

# శునకం

కమలారాంజి

**నే**ను సుబ్బారావుని. కాని ''నేనే సుబ్బారావుని'' అని ఎంత గొంతు చించుకుని చెప్పినా ఎవరూ పట్టించుకోవటం లేదు! నా వైపే చూడ్డం లేదు! నా రూపం నేనే పోల్చుకోలేనంతగా మారిపోయింది! నా వాళ్ళు... నా భార్య ...

## నా కొడుకు... నా ఇద్దరు కూతుళ్ళు... ఎవరూ నన్ను పోల్చుకోలేకపోతున్నారు!

హాయ్యో: నేనిప్పుడేం చెయ్యడం! ఏం చెయ్యగలను కనుక!? నాకూ మనసుంది. ఆ మనసులో ఎన్నో ఆలోచనలు ఉన్నాయి! అవన్నీ ఎవరిక్కావాలి? అసలు నేనే ఎవరికీ అక్కర్లేదు! ఇహ నా మనసు గురించి ఎవరికంత బాధ? బాధంతా నాకే!

ఆ ఇంటి ముందు... నా ఇంటి ముందు నేను నుంచున్నాను. లోపలికి వెళ్ళడానికి ఏదో జంకు!... భయం!... నన్ను వాళ్ళు రానిస్తారో... లేదోనని భయం!...

వాళ్ళని నేను ఎంతలా హింసించాను!? ఎన్ని బాధలు పెట్టాను?!... రోజూ రాత్రుళ్ళు తాగొచ్చి సత్యవతిని... అదే... నా భార్యని చితక బాదేవాడిని. జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టేవాడ్ని!

సత్యవతి ఏడ్చేది! కుమిలి కుమిలి ఏడ్చేది!

భూదేవికున్నంత ఓర్పు నా భార్యకు వుంది!

ఆఖరికి బాధపడుతూనే అనేది ''ఇంతలా తాగితే మీ ఆరోగ్యం పాడవుతుందండీ, ఈ వెధవ తాగుడు మానేయండి అంటే వినరు.''

నేను కొడ్తున్నందుకు తనకి బాధ లేదు!

వళ్ళు పులిసిపోయేలా దెబ్బలు తింటున్నందుకు తనకి బాధ లేదు!

కాని నా ఆరోగ్యం పాడయిపోతుందని బాధపడిపోతోంది!

పాపం! పిచ్చి సత్యవతి! ఎంత మంచిది!

అలాంటి దాన్ని పట్టుకుని కొట్టడానికి నాకు చేతులు ఎలా వచ్చేయో!

నేను నా భార్యని తల్చుకుని లోలోపలే చాలా బాధపడి పోతున్నాను. బయటనే ఒక మూల కూర్చున్నాను.

ఆలోచనలు నా మనసు చుట్టూ కందిరీగల్లా తిరుగుతున్నాయి!...

మూడు రోజుల బట్టి క్లబ్బులో పేకాట... తాగుడు.. తాగుడు.. తాగుడు.. మైకంలో వున్నాను. ఇంటిక్కూడా వెళ్ళకుండా జీతం డబ్బులన్నీ పేకాటలో పోగొట్టుకుని బార్‌లో బాకీపెట్టి మరీతాగేను. మూడు రోజుల తర్వాత ఇల్లు జ్ఞాపకం వచ్చి ఇంటికి వచ్చాను. నా భార్య ఏడుస్తూ గుమ్మంలోనే నుంచుంది. ఆ ఏడుపు మొహం చూస్తే నాకు చెప్ప రానంత అసహ్యం వేసింది.

''ఎందుకే వెధవ ఏడుపూ నువ్వూనూ! రోజూ ఏడుపు మొహంతో వుంటావు, ఏదో కొంపలంటుకు పోతున్నట్టు!... అందుకే పేకాటలో అంతా పోయింది. మొగుడన్న వాడు కష్టాల్లో వుంటే డబ్బు సర్దుబాటు చెయ్యడం తెలీదు కాని ఏడవడం మాత్రం బాగా వచ్చు'' అని నా పెళ్ళాన్ని లోపలికి గొరగొరా ఈడ్చుకు వెళ్ళి నేను అలసిపోయిందాకా కొట్టాను. నా పెద్ద కూతురు... సునీత... అడ్డు పడింది.

''ఏమిటి నాన్నా! మీ కోసం మూడు రోజుల బట్టీ తిండి - తిప్పలు లేకుండా మీరెక్కడికి వెళ్ళిపోయేరో ఏమిటోనని ఏడుస్తూ కూర్చుంది. మేమందరం ఎంత బ్రతిమాలినా కనీ సం మంచి నీళ్ళయినా తాగలేదు. అలాంటి దాన్ని పట్టుకుని కొట్టడానికి మీకు చేతులెలా వచ్చాయి'' అంది నిలదీస్తూ.

నాకు సునీత మీద కోపం వచ్చింది. అది బి.కామ్ పాసయి ఉద్యోగం చేసి డబ్బు సంపాదిస్తూ ఇంటి బరువు, బాధ్యతల్ని తన నెత్తిమీద వేసుకుంటున్నదన్న సంగతి నాకా సమయంలో గుర్తుకు రాలేదు.

తాగిన మత్తు ఇంకా వదలలేదు నాకు.

''ఏమిటే? పెద్దా - చిన్నా లేకుండా ఆ మాటలు! పెద్ద వాళ్ళకి ఎదురు జవాబులు చెప్పడం మన ఇంటా - వంటా లేదు!'' అరిచేను నేను.

''తాగడం.... మన ఇంటా-వంటావుందా?'' అంది సునీత ఠకీమని.

వెంటనే చాచి లెంప కాయ కొట్టేను దాన్ని.

సునీత కళ్ళు బైర్లు కమ్మాయి! అక్కడే చతికిలపడి పోయింది! సత్యవతి మాత్రం ఓ మూలన కూర్చుని ఏడుస్తూనే వుంది!

నా కొడుకుచంద్రం ఇంకా చిన్న వాడు. హైస్కూల్లో చదువుతున్నాడు.

నన్ను చూసి భయ పడి పక్క గదిలోకి పారిపోయాడు!

నేను వాళ్ళ ఖర్మానికి వాళ్ళని వదిలేసి గదిలోకి వెళ్ళి పడుకున్నాను. ఉదయం లేచేసరిక్కి మత్తు దిగిపోయింది!

వాళ్ళిద్దర్నీ చూసి కొంచెం గిల్టీగా ఫీలయ్యాను.

కాని 'సారీ' చెప్ప లేదు! 'అహం' అడ్డొచ్చింది.

ఆఫ్టరాల్ నా పెళ్ళాం, నా కూతురుకి నేను 'సారీ' చెప్పడమా?! నా ఇగో దెబ్బతినదూ?!

బ్యాంకుకి వెళ్ళాను. నేను బ్యాంకు క్యాషియర్ని. అప్పటికే చాలా కేష్ చాకచక్యంగా నొక్కేసేను. కాని విధి వక్రించింది!

ఎవరి మోసాలైనా ఎన్నాళ్ళు దాగుతాయి?!

నాకు ఛార్జ్‌షీట్ ఇచ్చారు. అయినా నా దురలవాటు నేను మానలేదు. ఆ రోజు నేను బ్యాంకుకి వెళ్ళేసరిక్కి సస్పెన్షన్ ఆర్డర్ చేతిలో పెట్టారు!

'సిగ్గు'ని అక్కడే దులిపేసుకుని ఇంటికి వచ్చేశాను.

ఇప్పుడు కూతురి జీతం మీదే ఆధారపడి





**మోడర్న్ సెక్స్ గైడ్**

ఇది భారతదేశంలో ప్రప్రథమంగా ముద్రితమైన పుస్తకం. ఇందులో సఫలమైన శోభనరాత్రి, సంతానం కలగకపోవడానికి మరియు స్వప్నదోషం మొదలైనవాటికి కారణాలు, నివారణోపాయాలపై 600ల రంగురంగుల చిత్రాలున్నాయి. స్త్రీల కనువిందుచేసే అంగాంగాల 800ల రంగుల చిత్రాలు ఇంకా సులభ రతి మార్గాలను ప్రదర్శించే 104 చిత్రాలను పొందండి. ప్రత్యేక రతి పద్ధతులలో ఆనందాన్నెలా పొందాలి? సంభోగించడమెలా? రతిక్రియలో ఆనందాన్నెలా అనుభవించాలి? వెల 50 రూపాయిలు.

(1) డబ్బులు ముందుగా పంపనవసరంలేదు.
(2) మీకు ఆనందాన్ని కలిగించని యెడల మీ డబ్బు వాపసుకు గ్యారంటీ.
(3) పుస్తకం సురక్షితమైన ప్యాకింగ్‌లో భద్రంగా పంపబడుతుంది.
(4) ఈరోజే మీ ఆర్డరును పంపండి.
(5) మొదటి 20 ఆర్డర్లు పంపినవారికి ఉచిత బహుమతి.
(6) మీ చిరునామా ఇంగ్లీషులో వ్రాయండి.

**SHIKHA PRAKASHAN (A-40)**

Post Box No: 9274, Delhi-92.




అందరం బ్రతుకుతున్నాం. అయినా నేను క్లబ్బుకి వెళ్ళడం మానలేదు! తాగడం మానలేదు! ఇంట్లో వాళ్ళకి తెలియకుండా ఇంట్లో వున్న విలువైన వస్తువు లన్నీ ఒక్కొక్కటి కరిగిపోయాయి నా తాగుడుకి!

ఈ మధ్య కొత్తగా దగ్గు మొదలైంది! విపరీత మైన దగ్గు! గొంతులోని నరాలన్నీ తెగిపోయినంత ఇదిగా దగ్గు! అలా దగ్గుతున్నప్పుడు రక్తం కూడా పడుతోంది!

నా భార్య ఏడుస్తూ నన్ను డాక్టరుకి చూపిం చింది.

''మీకు డ్రింకింగ్ హేబిట్ వుందా?'' అడిగేడు డాక్టరు నా లివర్‌ని ఎక్స్‌రే తీసి చూసేక.

అదోలా నవ్వాను నేను. శుష్కమైన నవ్వు.

'కాకపోతే ఏమిటా పిచ్చి ప్రశ్న! ఎక్స్‌రే చూస్తే తెలుస్తూనే ఉంది కదా!' అనుకున్నాను.

''ఆయన లివరు పూర్తిగా పాడయిపోయింది. వెంటనే ఆయన తాగుడు మానెయ్యాలి. మానేసినా ఎక్కువ రోజులు బ్రతకడం కష్టం.'' డాక్టరు నా పెళ్ళానితో చెప్తూంటే విన్నాను. నాకేం 'షాక్' అని పించలేదు.

ఎక్కడికీ వెళ్ళకుండా నేను ఇంట్లోనే వుండే టట్టుగా గట్టి బందోబస్తు చేసింది నా పెద్ద కూతురు. నా భార్య ఏడుస్తూనే నాకు ఉప చర్యలు చేస్తోంది.

రమ్య నా చిన్న కూతురు. కాలేజీలో చదువు తోంది. దానికి పరీక్ష ఫీజు కట్టాలని నా పెద్ద కూతురు, సత్యవతి చేతికి డబ్బు ఇస్తుంటే చూశాను నేను.

నా పెళ్ళాం ఆ డబ్బుని డ్రాయర్లో పెట్టింది. అంతే!

దాన్ని వంటింట్లోకి వెళ్ళనిచ్చి, ఆ డబ్బుని తీసుకుని మెల్లగా ఎవరూ చూడకుండా బయటకు నడిచాను. నా కాళ్ళు క్లబ్బుకి దారితీసాయి!

అప్పటికే నేను బాగా శుష్కించిపోయి ఉన్నా ను. గడ్డం బాగా పెరిగింది. షేవింగ్ చేసుకునే ఓపిక లేక నేనే గడ్డం పెంచేసాను. మంచి బట్టలు కట్టుకుని ఎన్నాళ్ళయిందో?! కాని అవేవీ నాకు నాణ్యం కావు. నా కూతురు పరీక్ష రాయడం, పాసవడం కూడా నాకు ముఖ్యం కాదు. ఆ నిమిషంలో నా కళ్ళ ముందు బ్రాందీ సీసా... విస్కీ సీసా డ్యూయెట్టు పాడుతున్నాయి! నా గొంతు తడుపుకుని చాలా రోజులైంది. అలవాటయిన ప్రాణం! వుండలేక పోతు న్నాను. ప్రాణం కొట్టుకు పోతున్నది! అందుకే ఏమ యితే అదయిందని వచ్చేసాను.

ఒక పెగ్ గొంతు దిగగానే 'స్వర్గం' చేరువలో ఉన్నట్టు అనిపించింది. అలా... అలా.. అయిదారు పెగ్‌లు లాగించాను. అయినా దాహం తీరలేదు. వళ్ళు వణుకుతోంది, తూలుతోంది. లేచి నించోవ డానికి ప్రయత్నించాను. కాని... కళ్ళు - కాళ్ళు తేలిపోతున్నాయి!! దబ్బున పడిపోయాను. అంతే!!

ఆ తర్వాత... ఈ ప్రపంచంతో సంబంధం లేకుండా ఎక్కడికో వెళ్ళిపోతున్నట్టుగా వింత అను భూతి!!... ఆ తర్వాత... నా ఇంటి దగ్గరికి నేను వచ్చేసరికి... ఎన్నాళ్ళో... ఎన్ని సంవత్సరాలో అయి పోయినట్టుగా... చిత్రమైన భావన!

ఎన్నాళ్ళయిందో నా పెళ్ళాం... పిల్లల్ని చూసి!

''నేను ఇప్పుడు మారిపోయాను. బాగా మారి పోయాను. నా కసలు తాగుడంటే ఏమిటో తెలీదు. నన్ను నమ్మండి. నన్ను మీలో ఒకడుగా స్వీకరించం డి'' అని అందామని పొద్దున్నించి అక్కడే తచ్చాడు తున్నాను. ఉండుండి అరుస్తున్నాను. కాని ఎవరూ నన్ను పట్టించుకోవడం లేదు. చాలా సేపటి తర్వాత నా పెద్ద కూతురు లోపల్నుంచి పైకి వచ్చింది. నన్ను చూసింది. అసహ్యించుకుంది.

''ఛీ.. ఛీ... వెధవ కుక్క! పొద్దున్నించీ ఇక్కడే ఛస్తున్నది. ఎంత తోలినా వెళ్ళడం లేదు'' విసు క్కుంది.

సునీత ఎవర్ని చూసి విసుక్కుంటున్నది! ఎవర్ని చూసి?! నాకు అర్థం కాలేదు. దిక్కులు చూస్తూ నించున్నాను వెళ్ళకుండా.

''నేను... మీ నాన్నను'' అని అందామనుకు న్నాను. అరిచాను. కాని నా గొంతు నాకే చాలా చిత్రం గా వినిపిస్తున్నది ''భౌ.. భౌ'' అంటూ.

ఇంతలో సత్యవతి వచ్చింది. నా వైపు చూసింది.

''పోనీలేవే పాపం. దానికి ఆకలేస్తున్నదో ఏంటో?! ఇంత అన్నం తీసుకొచ్చి వేస్తానుండు!'' అంటూ లోపలికి వెళ్ళింది.

అయిదు నిమిషాల్లో ఇంత అన్నం ఆకులో వేసి తీసుకొచ్చి నా ముందు పెట్టింది.

ఆకులో అన్నం చూడగానే నాకు ఆకలి గుర్తు కొచ్చింది. ఆవురావురు మంటూ అన్నం అంతా తినేసాను.

''సత్యవతీ! నేను... నీ భర్తని. చూడు, నన్ను పోల్చుకోలేదూ!'' అని అంటున్నాను. కాని నా గొంతులోంచి భౌ... భౌ శబ్దం తప్ప మరొకటి రావడం లేదు!!

నాకు ఏడుపొచ్చింది. నా పెళ్ళాం నన్ను గుర్తు పట్టలేదు.

నా పిల్లలు... నన్ను గుర్తు పట్టలేదు.

అంటే... అంటే... ఒక్కసారిగా... వాస్తవం కళ్ళ ముందు నిలిచింది.

నేనిప్పుడు సుబ్బారావును కాను..శునకాన్ని!!?

గుండెల్ని పిండేసే బాధ ఏడుపు రూపంలో బయటకు వచ్చింది!

''ఛీ... ఛీ.. ఇంటి ముందు నుంచుని ఇంటి వైపే చూస్తూ కుక్క ఏడవడం మంచిది కాదు. అరి ష్టం. ఎక్కడ్నుంచి వచ్చిందో ఏమిటో పొద్దున్నించి చంపేస్తోంది! దీన్ని కర్రతో కొడ్తేగాని వెళ్ళదు'' అంటూ సునీత... నా పెద్ద కూతురు పెద్ద కర్ర తీసుకొచ్చి నా నడ్డిమీద ఒక్కటి కొట్టింది.

కుయి... కుయిమంటూ బాధగా మూలుగు తూ, నా పరిస్థితికి నేనే జాలిపడ్తూ... అక్కడ్నుంచి మెల్లగా కదిలేను.